

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 28 .మంగళవారం , 13 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్యూలేషన్ : తెలంగాణ ,

ఉక్రెయిన్ యుద్ధంలో తెలంగాణ వాసి మృతి.. కుటుంబానికి అండగా రేవంత్ సర్కారు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో జగిత్యాల వాసి సుదర్శన్ గౌడ్ మృతి

మృతుడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం రేవంత్

ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన బాధితుడు

మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు అధికారులకు ఆదేశాలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ వాసి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. జగిత్యాల జిల్లా, హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృతిచెందగా, అతడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు.వివరాల్లోకి వెళితే, సుదర్శన్ గౌడ్ ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లాడు. అక్కడ జరుగుతున్న యుద్ధంలో భాగంగా క్షిపణులు, డ్రోన్ దాడుల కారణంగా అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

సుదర్శన్ గౌడ్ భార్య విజ్ఞప్తి మేరకు, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం, ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు.



ఆరు రాష్ట్రాలకు నూతన గవర్నర్లు.. రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు



కేరళ నూతన గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథుర్

తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్

కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకూ కొత్త గవర్నర్లు

బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నియామకాలు అమల్లోకి

భారత్‌లోకి చొరబడేందుకు యత్నం..

మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!



కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి

మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ పైజాన్ ఉన్నట్లు సమాచారం

పూంఛ్ జిల్లాలో ఎల్ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం

సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం

మెంధర్‌లో రెండు పాత మందుపాతరలను నిర్వీర్యం చేసిన సైన్యం

నిరసన స్థలంగా జంతర్ మంతర్ తొలగింపు..

స్థలాన్ని మార్చగలరేమో కానీ ప్రజాగ్రహాన్ని మార్చలేరన్న కాంగ్రెస్



ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలం జాబితా నుంచి తొలగింపు

ప్రభుత్వ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు

స్థలం మార్చగలరేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చలేరని వ్యాఖ్య

ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గొంతు నొక్కే ప్రయత్నమని ఆరోపణ

ఢిల్లీలో నిరసనల కోసం రామ్‌లీలా మైదానం సహా మూడు కొత్త ప్రాంతాల గుర్తింపు

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడంపై రాజకీయ దుమారం రేగింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం ఏకపక్షమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిరసన స్థలాన్ని నిర్ణయిస్తారని, ప్రభుత్వం కాదని నేతలు మండిపడ్డారు. ప్రభుత్వం నిరసన స్థలాన్ని మార్చగలదేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని తగ్గించలేదని స్పష్టం చేశారు.

సోమవారం ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ, "ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం. అందుకే ప్రతిపక్షాలన్నీ కలిసి బారాఖంబా రోడ్డుకు వెళ్తున్నాం. సాధారణంగా బోట్ క్లబ్‌లో నిరసనలు జరుగుతాయి. మీరు నిరసన వేదికలను మార్చవచ్చు, కానీ ప్రజల కోపాన్ని తగ్గించలేరు" అని

రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్..

టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!



రేడియల్ రోడ్ టెండర్లలో అవకతవకలంటూ రాజగోపాల్ రెడ్డి ఆరోపణ

రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసినా తమను తప్పించారని మండిపాటు

సీఎం రేవంత్ శాఖలోనే దోపిడీ జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (ఎ+జూ) ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?: ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ

రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి

కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో

నిరసన స్థలంగా జంతర్ మంతర్ తొలగింపు.. స్థలాన్ని మార్చగలరేమో కానీ ప్రజాగ్రహాన్ని మార్చలేరన్న కాంగ్రెస్

ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలం జాబితా నుంచి తొలగింపు ప్రభుత్వ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు స్థలం మార్చగలరేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చలేరని వ్యాఖ్య ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గొంతు నొక్కే ప్రయత్నమని ఆరోపణ

ఢిల్లీలో నిరసనల కోసం రామ్‌లీలా మైదానం సహా మూడు కొత్త ప్రాంతాల గుర్తింపుదేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడంపై రాజకీయ దుమారం రేగింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం ఏకపక్షమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిరసన స్థలాన్ని నిర్ణయిస్తారని, ప్రభుత్వం కాదని నేతలు మండిపడ్డారు. ప్రభుత్వం నిరసన స్థలాన్ని మార్చగలదేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని తగ్గించలేదని స్పష్టం చేశారు.సోమవారం ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ, “ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం. అందుకే ప్రతిపక్షాలన్నీ కలిసి బారాఖంబా రోడ్డుకు వెళుతున్నాం. సాధారణంగా బోట్ క్లబ్‌లో నిరసనలు జరుగుతాయి. మీరు నిరసన వేదికలను మార్చవచ్చు, కానీ ప్రజల కోపాన్ని తగ్గించలేరు” అని అన్నారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందిస్తూ, “దీన్ని ఎలా రద్దు చేస్తారు? ప్రజాస్వామ్యంలో ఎక్కడ నిరసన చేయాలో ఎవరు నిర్ణయిస్తారు? అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా గళం విప్పడానికి భారతదేశంలోని ప్రతి అంగుళం స్వేచ్ఛాయుతమైనదే. ఈ స్వేచ్ఛను మాకు రాజ్యాంగం ఇచ్చింది” అని పేర్కొన్నారు.మరికొందరు కాంగ్రెస్ నేతలు తమదైన శైలిలో వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. “ప్రభుత్వం ఈ దేశ పౌరులుగా మమ్మల్ని గుర్తించడం లేదు కాబట్టి, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాల్లో ఎక్కడైనా నిరసన స్థలం చూపిస్తే అక్కడికి వెళ్లి నిరసన తెలుపుతాం” అని సందీప్ దీక్షిత్ అన్నారు. హరియాణా ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా మాట్లాడుతూ.. ప్రభుత్వం భయపడిందని, ప్రజల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. “ఢిల్లీ వారి తండ్రి ఆస్తి అన్నట్లుగా.. ఇక ఢిల్లీకి రావద్దని కూడా చెబుతారు” అని ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ విమర్శించగా, “ఇకపై హిమాలయాల శిఖరాలపై నిరసన చేస్తాం” అని మరో ఎంపీ ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యానించారు.

హోం మంత్రిత్వ శాఖ కమిటీ సిఫార్సుల మేరకు జంతర్ మంతర్‌ను నిరసనల కోసం నిర్దేశించిన స్థలం జాబితా నుంచి డీ-నోటిఫై చేసినట్లు ఢిల్లీ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. నిరసనల కోసం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం, బురారీ గ్రౌండ్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్ అనే మూడు కొత్త ప్రదేశాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం కేంద్రం, ప్రతిపక్షాల మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

ఉక్రెయిన్ యుద్ధంలో తెలంగాణ వాసి మృతి.. కుటుంబానికి అండగా రేవంత్ సర్కారు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో జగిత్యాల వాసి సుదర్శన్ గౌడ్ మృతి మృతుడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం రేవంత్

ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన బాధితుడు మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు అధికారులకు ఆదేశాలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ వాసి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. జగిత్యాల జిల్లా, హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృతిచెందగా, అతడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు.వివరాల్లోకి వెళితే, సుదర్శన్ గౌడ్ ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లాడు. అక్కడ జరుగుతున్న యుద్ధంలో భాగంగా క్షిపణులు, డ్రోన్ దాడుల కారణంగా అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

సుదర్శన్ గౌడ్ భార్య విజ్ఞప్తి మేరకు, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం, ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, సీఎం సహాయ నిధి (జవీ=ళీ) నుంచి ఈ మొత్తాన్ని విడుదల చేసేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఆరు రాష్ట్రాలకు నూతన గవర్నర్లు.. రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు

కేరళ నూతన గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథుర్.తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకూ కొత్త గవర్నర్లు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నియామకాలు అమల్లోకి

దేశంలోని ఆరు రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం నూతన గవర్నర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల ప్రకారం కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టనున్నారు. కొందరిని బదిలీ చేయగా, మరికొందరిని కొత్తగా నియమించారు.వివరాల్లోకి వెళితే, ప్రస్తుతం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథుర్‌ను కేరళ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు కేరళ గవర్నర్‌గా పనిచేసిన రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు. ఇక, కర్ణాటక కొత్త గవర్నర్‌గా డాక్టర్ సుధా యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ నిర్ణయం తీసుకుంది.ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే, ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ రామ్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా డాక్టర్ ధల్ సింగ్ బిసెన్‌ను నియమించారు. ఓం ప్రకాశ్ మాథుర్ కేరళకు బదిలీ కావడంతో, ఖాళీ అయిన సిక్కిం గవర్నర్ పదవిలో దుష్యంత్ గౌతమ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్రపతి భవన్ తన ప్రకటనలో పేర్కొంది.ఈ నియామకాలన్నీ సంబంధిత వ్యక్తులు తమ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయని రాష్ట్రపతి కార్యాలయం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది.

భారత్‌లోకి చొరబడేందుకు యత్నం.. మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!

కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ ఫైజాన్ ఉన్నట్లు సమాచారం పూంఛ్ జిల్లాలో ఎల్ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టంసత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం

మెంధర్‌లో రెండు పాత మందుపాతరలను నిర్వీర్యం చేసిన సైన్యంజమ్ముకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన నలుగురు ఉగ్రవాదులు మందుపాతరల పేలుడులో మరణించారు. వీరిలో లష్కరే తోయిబా కీలక కమాండర్ మహమ్మద్ ఫైజాన్ కూడా ఉన్నట్లు సమాచారం. కృష్ణ ఘాటి సెక్టార్‌లోని నాంగి టెక్రి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మందుపాతరలు పేలడంతో నలుగురూ అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిని వకాస్, ఇస్తియాక్, ఆసిమ్‌గా గుర్తించారు. ఎల్ఓసీ వెంబడి భద్రతా బలగాలు ఇప్పటికే నిఘాను కట్టుదిట్టం చేశాయి. ఈ ఘటనతో అప్రమత్తమైన సిబ్బంది సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు, పర్యవేక్షణను మరింత పెంచారు.

కృష్ణ ఘాటి సెక్టార్‌లోని సత్వాల్-నాకి ప్రాంతంలో సోమవారం జీరో లైన్ సమీపంలో పేలుడు జరిగినట్లు అంతకుముందు సమాచారం అందింది.పాకిస్థాన్ వైపు ఎల్ఓసీ వెంబడి కదులుతున్న ఓ బృందం సమీపంలో అనుమానిత ఐఈడీ పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ బృందంలో చొరబాటుకు ప్రయత్నిస్తున్న ఉగ్రవాదులు ఉన్నారా? లేక గస్తీ నిర్వహిస్తున్న పాకిస్థాన్ భద్రతా సిబ్బందా? అన్నది తొలుత స్పష్టంకాలేదు. పేలుడుకు దారితీసిన పరిస్థితులపైనా అధికారులు ఆరా తీశారు.

మరోవైపు, మెంధర్ సెక్టార్‌లోని బసోని ప్రాంతంలో సరిహద్దు కంచె సమీపంలో రెండు పాత మందుపాతరలను సైన్యం గుర్తించింది. రహదారి మార్గం నిర్మాణ పనుల సమయంలో సోమవారం ఉదయం 8.25 గంటలకు ఒకటి, మధ్యాహ్నం 12.10 గంటలకు మరొకటి బయటపడ్డాయి. సైనిక నిపుణులు నియంత్రిత పేలుళ్లతో వాటిని నిర్వీర్యం చేశారు. గత వారంలోనూ ఈ ప్రాంతంలో దాదాపు 12 మందుపాతరలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు సమాచారం.ఎల్ఓసీ ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకునేందుకు మందుపాతరలను ఏర్పాటు చేస్తుంటారు. అయితే భారీ వర్షాల కారణంగా అవి బయటపడి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో వాటిని గుర్తించడం, భద్రతను నిరంతరం పర్యవేక్షించడం సైన్యానికి సవాలుగా మారుతోంది.

హైదరాబాద్ లో వెలమ కుల బంధావుల ఆత్మీయ సమ్మేళనం...

హస్నాబాద్ వెలమ సంఘం కు (రెండు లక్షల విరాళం) అందించిన భాస్కరరావు...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:.

జగిత్యాల జిల్లా హస్నాబాద్ వెలమ సంఘానికి ఉడుతల భాస్కర్ రావు రెండు లక్షల విరాళం అందించి ఉదారతను చాటుకున్నారు.

ఉమ్మడి మహబూబునగర్ జిల్లా ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా జూపల్లి గ్రామ వాస్తవ్యులు సామాన్య నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వ్యక్తి ఉడుతల భాస్కర్ రావు,అంచలంచెలుగా వ్యాపార రంగంలో ఎదుగుతూ వచ్చారు.

వెలమ కుల సంఘాల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడుతూ ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాల అర్బన్ హస్నాబాద్ గ్రామం లోని వెలమ సంఘం అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయల చెక్కు ను హస్నాబాద్ వెలమ సంఘం కమిటీ సభ్యులకు సోమవారం అందించారు.

ఈ సందర్భంగా గ్రామ వెలమ సంఘం కమిటీ సభ్యులు ఉడుతల భాస్కర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లో హైందవ్ గౌరీక్ కన్వేన్షన్ హల్లో జరిగిన ఈ కార్యక్రమం లో హస్నాబాద్ వెలమ సంఘం అధ్యక్షులు సందెల మల్లహల్ రావు, ఉపాధ్యక్షులు చింతనూరి బీమారావు, గోపాటి సురేందర్ రావు,ఎన్నమనేని రత్నాకర్ రావు, జలగం సాగర్ రావు, పునుగోటి సుగుణకర్ రావు, గ్రామ వెలమ కుల బంధావులు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్.. టెండర్లలో భారీ అవకతవకలంటూ ఆరోపణ!

రేడియల్ రోడ్ టెండర్లలో అవకతవకలంటూ రాజగోపాల్ రెడ్డి ఆరోపణ రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసినా తమను తప్పించారని మండిపాటు

సీఎం రేవంత్ శాఖలోనే దోపిడీ జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలుతెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (ఎ+జూ) ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు తక్కువకు తమ కంపెనీ బిడ్లు దాఖలు చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు పెట్టి తమను పక్కనపెట్టారని ఆరోపించారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండే శాఖలోనే ఈ దోపిడీ జరగడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు.టెండర్లలో పాల్గొనవద్దని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, అయినా తాము పోటీలో నిలిచామని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు. తమ కంపెనీని అనర్హులుగా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు పోరాడతానని హెచ్చరించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలనే ఇది గుర్తు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, రేవంత్ రెడ్డి చేసినా తాను వ్యతిరేకిస్తానని పేర్కొన్నారు. ఇలాంటి దోపిడీ జరుగుతుంటే ఢిల్లీలో పార్టీ నిర్వహించే నిరసనలో ఎలా పాల్గొంటానని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లోనే ఉంటూ ఇటువంటి అవినీతిపై పోరాటం కొనసాగిస్తానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?: ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి

కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శరాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

వైభవంగా 'పవిత్రత' రెస్టారెంట్ ప్రారంభోత్సవం....

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13

హైదరాబాద్ నగరంలోని కాచిగూడలో దక్షిణ భారతీయ వంటకాలు, చాట్ రుచులు, పానీయాలతో పాటు విభిన్న ప్రాంతీయ వంటకాల సమాహారంగా రూపుదిద్దుకున్న 'పవిత్రత' రెస్టారెంట్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను ప్రారంభించారు. కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కె. ఉమా రమేష్ యాదవ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ంస్టారెంట్ వ్యవస్థాపకుడు, యజమాని బి. ఉత్కర్ష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సంస్థలో సంప్రదాయ భారతీయ ఆహార సంస్కృతికి ప్రాధాన్యమిస్తూ విస్తృతమైన వంటకాలతో వినియోగదారులకు ఆహ్వానం పలుకుతున్నారు. దక్షిణ భారతీయ అల్పాహారాలు, వివిధ రకాల చాట్‌లు, రుచికరమైన పానీయాలతో పాటు రాజస్థానీ ప్రత్యేక వంటకాలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.

దసరా, నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని ప్రత్యేక వంటకాలు, పండుగ రుచులను వినియోగదారులకు అందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ రుచులు, వైవిధ్యభరితమైన ఆహార పదార్థాలతో కుటుంబ సభ్యులు, ఆహార ప్రియులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కాచిగూడలోని జీ7 అవెన్యూ, పటాంగ్ వెజిటేరియన్ డిలైట్ సమీపంలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. నగరవాసులు, ఆహార ప్రియులు ఈ నూతన రెస్టారెంట్‌ను సందర్శించి విభిన్న రుచులను ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.



మణి సాక్షి MANISAKSHI నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు తెలుగు దినపత్రిక

జయానంద్ రెడ్డిపై ఫిర్యాదు

షోకాజ్ నోటీసు ఇవ్వకుండా పదవి నుంచి తొలగించడంపై అశోక్ గౌడ్ అభ్యంతరం...

నారాయణపేట జిల్లా: (మణి సాక్షి) న్యూస్



మాగనూరు మండల బీజేపీ అధ్యక్షుడు జయానంద్ రెడ్డి వ్యవహారశైలిపై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్‌కు ఫిర్యాదు చేసినట్లు బీజేపీ మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న తనను మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారని తెలిపారు. అయితే, తనకు ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, తన వివరణ తీసుకోకుండా పదవి నుంచి తొలగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గౌరవం ఇవ్వాలని, పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్షుడుజయానంద్ రెడ్డి సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి నిర్ణయాల వల్ల పార్టీలో అసంతృప్తి పెరిగి, పార్టీకి నష్టం కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీలో క్రమశిక్షణ, ఐక్యత, కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఉండాలని ఆయన అన్నారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి వ్యవహారశైలిపై విచారణ జరిపి, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని, పార్టీ బాధ్యతల నుంచి తొలగించే విషయాన్ని పరిశీలించాలని జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్‌ను కోరినట్లు అశోక్ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విద్యాసాగర్ మాజీ మండల అధ్యక్షుడు జి నారాయణ బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్ కౌన్సిలర్ బీజేవైఎం నాయకులు భరత్ కుమార్ పాల్గొనడం జరిగింది

కె.జి.బి.వి. నాన్ టీచింగ్, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి
- కె.జి.బి.వి.నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:



తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కె.జి.బి.వి) పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కె.జి.బి.వి. నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గొరై లస్మక్కమాట్లాడుతూ... కె.జి.బి.వి విద్యాసంస్థల్లో విద్యార్థినులకు అవసరమైన సేవలు అందించడంలో నాన్ టీచింగ్ ఉద్యోగులు, కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా సౌకర్యాలు అందడం లేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న వేతన విధానాలను పరిశీలించి తెలంగాణలోనూ న్యాయం చేయాలని కోరింది.కె.జి.బి.వి నాన్ టీచింగ్ ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు పెంచి అమలు చేయాలని , సమాన పనికి సమాన వేతనం అందించాలనీ, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, అర్హులైన ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలనీ పేర్కొన్నారు. ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలనీ, మహిళా ఉద్యోగులకు చట్టప్రకారం ప్రసూతి సెలవులు, ఇతర అర్హతగల సెలవులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాల్లో న్యాయం చేయాలనీ అన్నారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, వారి కుటుంబాల జీవనోపాధి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ కోరారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, గౌరవప్రదమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పైడి జమున, కళావతి, సుజాత, కావ్య, మానస, స్వప్న, సఫియా, లత, పల్లవి, విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు....

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13: గొల్లపల్లి





మండలం భీమ్‌రాజుపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

డప్పుచప్పుళ్లతో ఊరేగింపు: ఆదివారం రాత్రి గ్రామ పురవీధుల్లో డప్పుచప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి ప్రతిమను భక్తులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి ఘనంగా ప్రతిష్ఠించారు.గాయత్రీ మాతగా దర్శనం: సోమవారం ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యుల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, హోమం, గాయత్రీ మంత్ర హవన పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

భవాని దీక్షల స్వీకరణ: ఉత్సవాల సందర్భంగా పలువురు భక్తులు నియమనిష్టలతో భవానీ మాత దీక్షలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి వ్యవస్థాపకులు, ఆలయ చైర్మన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్, గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మతో పాటు ఆలయ పాలకవర్గ సభ్యులు, భవానీ మాత దీక్షా స్వాములు, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనారోగ్యం తో ఉన్న విలేకరి కి ప్రెస్ క్లబ్ సభ్యులు..ఆర్థిక సహాయం...

మెట్ పల్లి (మణి సాక్షి) అక్టోబర్ 13;

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి విలేఖరికి మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు అండగ నిలిచారు. ఆ విలేఖరికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ అనారోగ్యం తో నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం ఆసుపత్రికి వెళ్లి విజయ్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ లు పాల్గొన్నారు.



గణేష్ ఫైర్ వర్క్స్ ప్రారంభోత్సవానికి హాజరైన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

జగిత్యాల జిల్లా రాజారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఫైర్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫైర్ వర్క్స్ యాజమాన్యం కోటగిరి అజయ్‌ను ఆమె అభినందించారు.

నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన కోటగిరి అజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిశాంత్ మిత్రబృందం, ముఖ్య నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది





చిన్నారులను ఆశీర్వదించిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల :(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న దేవిశ్రీ గార్డెన్స్‌లో మానాల చందన, మానాల ఆయుష్ చిన్నారుల సారీ, ధోతి వేడుక కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులైన మానాల చందన, మానాల ఆయుష్‌లను ఆమె ఆప్యాయంగా ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చిన్నారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.





కేసీఆర్ బాటలోనే మోదీ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఎత్తేసిన కేసీఆర్‌కు పట్టినగతే. జంతర్‌మంతర్ వద్ద ఆంక్షలు విధించిన మోదీకి పడుతుంది

ప్రజల గొంతు నొక్కిన పాలకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారుమంత్రి పొంగులేటి....

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి, ప్రతి రాజకీయ పార్టీకి రాజ్యాంగం కల్పించిన హక్కు అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఒక వేదికగా ఉండేదని మంత్రి గుర్తు చేశారు. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజల నిరసన హక్కును కాలరాస్తూ ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌ను ఎత్తివేసిందని విమర్శించారు.తమ నిరసన తెలిపే అవకాశం లేకుండా చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని మంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ బాటలో మోదీ.. తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన అదే విధానాన్ని ఇప్పుడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి పొంగులేటి విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేసేందుకు చారిత్రకంగా ఉపయోగించుకున్న జంతర్‌మంతర్ వంటి నిరసన వేదికలపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు.కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిరసన వేదికను తొలగిస్తే.. మోదీ ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలకు ఆంక్షలు విధిస్తోందని, ఇద్దరి ఆలోచనా విధానం ఒక్కటేనని మంత్రి మండిపడ్డారు. ప్రజల సమస్యలను వినకుండా, ప్రతిపక్షాల గొంతును వినిపించకుండా, నిరసనలకు వేదిక లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజల గొంతును అణచివేయాలని చూసిన కేసీఆర్‌కు ఎలాంటి రాజకీయ పరిణామం ఎదురైందో.. అదే పరిస్థితి భవిష్యత్‌లో నరేంద్ర మోదీకి కూడా ఎదురవుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌ను ఎత్తేసిన కేసీఆర్‌కు పట్టిన పరిస్థితి.. జంతర్‌మంతర్‌పై ఆంక్షలు విధిస్తున్న మోదీకి పడుతుంది. ప్రజల గొంతును అణచివేసే ప్రతి పాలకుడికి చివరకు ప్రజల తీర్పే సమాధానం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.





సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి

రోడ్డు ప్రమాదాల నివారణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి.
దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. గాజు/గూ కేస్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా,





పిడిఎస్. రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. వచ్చే నెల 4 వ తేదీన ప్రారంభంకానున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలుల విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన , రాజి పడదగిన కేసులలో లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను మరి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డిఎస్పి లు రాములు , పురుషోత్తం రెడ్డి, రవికుమార్. డి సి ఆర్ బి. , సి సి ఎస్. ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు, ఎస్.ఐ లు, డి సి ఆర్ బి.ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల శుద్ధీకరణ నిరంతర ప్రక్రియ

- అసలైన ఓటు చోరీ కాంగ్రెస్ పార్టీయే..
- బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 13:

ఓటర్ల శుద్ధీకరణ అనేది నిరంతర ప్రక్రియ అని అది భారత ఎన్నికల సంఘం యొక్క ప్రధాన విధి ఓటర్ల శుద్ధీకరణ అనేది నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక కొత్తగా జరుగుతున్న కార్యక్రమం కాదని కాంగ్రెస్ హాయంలో ఎనిమిది సార్లు జరిగిందని దానిని ప్రధానమంత్రికి ఆపాదించి ఇండి కూటమి పార్టీలు నిరసనలు చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో ప్రధానమంత్రి గా ఇందిరాగాంధీ ఉన్న సమయంలో కేరళలోని పర్వూర్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 50 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారని 1983లో చట్టపరమైన అనుమతి కావాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఆపేశారని 1988లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 61ఆ లో చేర్చి చట్టబద్ధత కల్పించి 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఈవీఎంలను అమలు చేశారని అన్నారు .2004 నుండి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని అప్పుడు జరగని ఈవీఎంల ట్యాంపరింగ్ 2014 నుండి మాత్రమే జరిగిందా మల్లికార్జున ఖర్గే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలను అనుమానించడం కాంగ్రెస్ పార్టీ స్వయంకృతాపరాధం లాంటిదేనని అన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటింగ్ విధానం మొదలైనప్పటి నుండి 2004 వరకు బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరిగాయని అలాంటప్పుడు 1967 నుండి నేటి వరకు తమిళనాడులో, 1977 నుండి పశ్చిమబెంగాల్లో, 1984 నుండి సిక్కిం లో, 1989 నుండి ఉత్తరప్రదేశ్లో, 1990 నుండి బీహార్ లో, 1995 నుండి గుజరాత్లో, 2000 సంవత్సరం నుండి ఒడిశాలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలవలేకపోయిందో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, నాలుగు చోట్ల ఓటర్ గా నమోదైన ప్రకాష్ రాజ్ లాంటి కుహానా మేధావులు సమాధానం చెప్పాలని అన్నారు.ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్ గా కొనసాగుతున్న జ్ఞానేష్ కుమార్ 2024



లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తర్వాత ఏడాదికి 2025లో ముఖ్య ఎన్నికల అధికారిగా నియమితులయ్యారని అలాంటప్పుడు జ్ఞానేష్ కుమార్ ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న వరుస ఎన్నికల వైఫల్యాలను జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎస్ఐఆర్ లో జరుగుతున్న ప్రక్షాళనలో ఏ ఒక్క ఓటరు తన ఓటును కోల్పోయానని దేశవ్యాప్తంగా ఎక్కడ కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని అన్నారు. అసలైన ఓటు చోరీ, నామ్ చోరీ ,కుర్చీచోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని 1947లో నెహ్రూ తొలి ప్రధాని కాకముందు రాజ్యాంగ పరిషత్ ద్వారా మాత్రమే ఎన్నుకోబడ్డారని భారత రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకు రెండు ఓట్లు గైర్హాజరు కాగా 12 ఓట్లు సర్దార్ పటేల్ కు వస్తే ఒక్క ఓటు మాత్రమే నెహ్రూ వచ్చిందని అయినా దొడ్డిదారిన ప్రధానమంత్రి అయి ఓటు చోరీకి కుర్చీ చోరీకి పాల్పడ్డారని అంతేకాకుండా నెహ్రూ కూతురు ఫిరోజ్ ఖాన్ తో వివాహమైనప్పుడు హిందూ సాంప్రదాయం ప్రకారం భర్త కులం వర్తిస్తుంది కానీ ఇందిరా ప్రియదర్శిని చివర గాంధీ పేరు తగిలించుకొని నామ్ చోరీకి పాల్పడి నేటి ప్రియాంక కొడుకు పేరిట కూడా చివర గాంధీ అని తోక తగిలించుకుని నామ్ చోరీకి పాల్పడ్డారని అన్నారు.అంతేగాకుండా 1968 రాజీవ్ గాంధీని పెళ్లాడిన సోనియా 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదు కానీ 1980లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ లిస్టులో తన పేరు నమోదు చేసుకుని ఓటేసి ఓట్ చోరీకి సోనియా గాంధీ పాల్పడి ఓటు చోరీకి పేటెంట్ హక్కుగా నెహ్రూ కుటుంబం నిలిచిందని అన్నారు.1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాయబరేలి నుండి రాజ్ నారాయణ పై పోటీ చేసి అక్రమ మార్గమున గెలిచిన ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఆమెను ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాలరాసి రాత్రికి రాత్రే ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే పార్లమెంటును రద్దుచేసి దేశంలో అత్యవసర పరిస్థితి విధించి కుర్చీ చోరీకి పాల్పడిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ చెప్పే సుద్దులు వినే పరిస్థితిలో భారత దేశ ప్రజలు లేరన్న విషయం తెలుసుకొని మసలుకోవాలని సూచించారు. 2004 నుండి దేశవ్యాప్తంగా ప్రతి శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలను మాత్రమే ఉపయోగిస్తున్నారన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని గతంలో ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అనే భావనతో కొంతమంది సుప్రీంకోర్టులో కేసు వేస్తే సుప్రీంకోర్టు కేసును కొట్టి వేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులకు తెలుసుకోవాలని అన్నారు.దేశంలో విచ్ఛిన్న రాజకీయాలకు స్వస్తి పలకాలని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన పిల్లి శ్రీనివాస్,దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ, జిల్లా కార్యదర్శి పాత రమేష్, కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్ దివాకర్ మీడియా కన్వీనర్ భూమి రమణ పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి నాయకులు బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు..